క్లుప్తంగా

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీరాల: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి శుక్రవారం తెలిపారు. సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ పరిధిలో 11 కేవీ విద్యుత్ లైన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని విద్యుత్ శాఖ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమోదగిరిపట్నం, సిలోన్ కాలనీ, జీవరక్షానగర్, ఐటీఐ కాలనీ, నీలకంఠాపురం, వివేకానంద కాలనీ, దంతంపేట, శాంతినగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చీరాల అర్బన్: పట్టణంలోని దండుబాట సబ్ స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలిపివేస్తున్నట్లు డీఈఈ టి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైకుంఠపురం, ఉజిలిపేట, జయంతిపేట, రోశయ్యకాలనీ, కారంచేడు రోడ్డు ప్రాంతాలలో విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

మాజీ సొసైటీ అధ్యక్షుడికి నివాళులు



దశరథరామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి రవికుమార్

జే.పంగులూరు: చందలూరు మాజీ సొసైటీ అధ్యక్షుడు, మాజీ అద్దంకి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రస్తుతం తెలుగుదేశం నాయకుడు దశరథ రామయ్య చిత్రపటానికి రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ చందలూరు ఆయన నివాసంతో శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి దశరథ రామయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఆయనతో నాకు చాలా కాలం నుంచి పరిచయం ఉందని నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తిగా ఆయన పనిచేసేవాడన్నారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటాన్నాడు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కరి వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ రక్షణ



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

బల్లికురవ: ప్రతి విద్యార్థి ఓ మొక్క చొప్పున నాటి పర్యావరణాన్ని కాపాడాలని కొప్పరపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పీ. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలోని విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటే కార్యాక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని, వర్షాలు కురుస్తునందున నాటిన ప్రతి మొక్క చిగురిస్తుందన్నారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడతాయని ప్రతి విద్యార్థి మొక్కలు పెంచి పోషించాలని హెచ్‌ఎం కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక చేయూత



కుమారికి నగదు అందిస్తున్న దాత

వేటపాలెం: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థి బండ్ల స్నేహప్రియకి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం బట్ట తులసీ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు మాట్లాడుతూ జాండ్రపేటకు చెందిన స్నేహప్రియ పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతోందని తెలిపారు. పేద విద్యార్థి చదువుల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఏవీ సురేష్‌బాబు, కొత్త శ్రీనివాసరావు, షణ్ముఖరావు పాల్గొన్నారు.



జే.పంగులూరు హెడ్ క్వార్టర్ నుంచి పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు



కొప్పరపాడులో పుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం



కొణిదెనలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

వేటపాలెం: విద్యార్థులకు రెండోరోజు పాఠశాలల్లో పుస్తకాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు భవనం బద్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో మాత్రమే ప్రతి విద్యార్థికి ప్రతి ఏడాది ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ అందజేస్తారని తెలిపారు. విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగించుకొంచుకొని మంచి ఫలితాలు సాధించేలా చదువుల్లో రాణించాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వం స్కూళ్లతోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, అనూరాధ, అంజమ్మ, ఖరీమున్నిసా బేగం పాల్గొన్నారు.

యద్దనపూడిలో..

యద్దనపూడి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ–2 చిలుకూరి గోపి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రమైన యద్దనపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యాకిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 34 ప్రభుత్వ పాఠశాలల్లోని 1905 మంది విద్యార్థులకు కావాల్సిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నోట్స్‌పుస్తకాలు అందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 85 శాతం పుస్తకాలు వచ్చాయని వాటిని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశామన్నారు. మిగిలిన 15 శాతం పుస్తకాలు త్వరలో వస్తాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు అందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు పునాదులు వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర, బీఎస్ నాగరాజకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పేరాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

70 శాతం పుస్తకాలు పంపిణీ పూర్తి..

జే.పంగులూరు: మండలం పరిధిలోని 44 పాఠశాలలకు 70 శాతం పుస్తకాలు పంపిణీ పూర్తి అయినట్లు ఎంఈఓలు నాగభూషణం, వీరాంజినేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి ఇప్పటికి 20 వేల పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 6, ప్రాథమిక పాఠశాలలు 31, ప్రాథమికోన్నత పాఠశాలలు 7 ఉన్నాయన్నారు. విద్యార్థులు ఇప్పటికి 3550 మంది ఉన్నారని, ఇక అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. 7వ తరగతి పుస్తకాలు రావాల్సి ఉందని, 6,4 వ తరగతులు కొన్ని సబ్జెక్టులు రావాల్సి ఉందన్నారు. అతి కొంది సమయంలోనే విద్యార్థులందరికీ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

బల్లికురవ: ప్రభుత్వం తరగతుల వారీగా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, బూట్లు, సాక్స్, బెల్టు అందిస్తుందని కొప్పరపాడు, కొణిదెన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పీ. శ్రీనివాసరావు, కెబీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొప్పరపాడు, కొణిదెన ఉన్నత పాఠశాలల్లో తరగతుల వారీగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. త్వరలో యూనిఫాం, బ్యాగ్ అందజేస్తామని ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని విద్యార్థులను కోరారు. పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్టూరు: రెండో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. వలపర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, చీరాల ఉప విద్యాశాఖ అధికారి ఎం నిర్మల టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కోనంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బొప్పూడి బాల ప్రసాద్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టూడెంట్ కిట్ల పంపిణీ.

చీరాల అర్బన్: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ప్రభుత్వం అందిస్తున్న స్టూడెంట్ కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ–1 పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి పునఃప్రారంభం కావడంతో స్టూడెంట్ కిట్లను అందించారు. పేరాలలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు హాజరై విద్యార్థులకు కిట్లు అందించారు. అలానే చీరాలలోని పలు పాఠశాలల్లో స్టూడెంట్ కిట్లు అందించారు. నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు కిట్‌లను అందించారు. బ్యాగులు, యూనిఫారం రావాల్సి ఉండడంతో నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు మాత్రమే అందించారు. కార్యక్రమంలో పేరాలలోని ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు, జిల్లా సైన్స్ కో–ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కోనంకిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం బాలప్రసాద్



వేటపాలెం: పాఠ్యపుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు



యద్దనపూడిలో విద్యాకిట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ గోపి



వలపర్లలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న చీరాల ఉపవిద్యాశాఖాధికారి నిర్మల

ప్లాస్టిక్ రహిత సమాజంతో భవిష్యత్



పేరాలలో ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తున్న ముఖ్య అతిథులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

చీరాల అర్బన్: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించాలని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ అన్నారు. శుక్రవారం పేరాలలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచం వివిధ రకాల పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. పాఠశాలలను ప్లాస్టిక్ రహితంగా చేసే కార్యక్రమాన్ని విద్యార్థులు చేపట్టారన్నారు. పర్యావరణ అనుకూల దృక్పథాన్ని నిర్మించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వారం రోజులు పాటు పర్యావరణహిత జీవనశైలి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు బాపట్ల జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో–ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాంధీ, ముత్యాల ప్రసాద్, రాజేంద్రప్రసాద్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

వేటపాలెం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్‌ఎం ఫణి సత్య నారాయణ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల్లో పరిసరాలు పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో చెత్తను తొలగించారు. చెత్తలో రకాల గురించి వివరించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఉంచాలని తెలిపారు. అందులో చెత్తను వర్మి కంపోస్టు కింద మార్చి చెట్లకు ఎరువులుగా ఉపయోగించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం జానమ్మ, ఏవీ సుబ్బారావు, ఎస్ రాంబాబు, ఎస్ పార్వతి, వీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దాతల దాతృత్వం నిరుపయోగం



దాతలు నిర్మించిన షెల్టర్‌ను వినియోగంలో లేకుండా ఇనుప సామాన్లతో నింపిన దృశ్యం

చీరాల రూరల్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల సహాయార్థం దాతలు ఎంతో దాతృత్వంతో కొన్ని ప్రాంతాలలో షెల్టర్లను నిర్మించారు. అయితే వాటిలో కొన్నింటిని కొందరు అన్యాక్రాంతం చేసి అప్పనంగా వాడుకొంటూ ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండాచేస్తు దాతల సహాయాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక వాడరేవు రోడ్డులోని కోర్టు భవన సముదాయముల ఎదురుగా కొన్నేళ్ల క్రితం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దాత యార్లగడ్డ రఘునాథబాబు జ్ఞాపకార్థం డాక్టర్ యార్లగడ్డ ఈశ్వర చంద్ర విద్యాసాగర్ పేరుతో స్లాబుతో కూడిన చిన్నపాటి షెల్టర్‌ను నిర్మించారు. కొంత కాలం వరకు ఆ షెల్టర్ ప్రజలకు బాగా ఉపయోగపడింది. వర్షాకాలం, ఎండాకాలంలో ప్రజలు చక్కగా ఉపయోగించుకున్నారు. అలానే కోర్టుకు వచ్చిన కక్షిదారులు కూడా కోర్టులో వాయిదాలు పూర్తవగానే పట్టణంలోనికి వెళ్లేందుకు బస్సుల కోసం షెల్టర్‌లో వేచివుండేవారు. కొంతకాలం రిక్వెస్టు బస్ షెల్టర్‌గా కూడా ఉపయోగపడింది. అయితే కాల క్రమేణా ఇటీవల కాలంలో ఆ షెల్టర్ అన్యాక్రాంతానిని గురయ్యింది. షెల్టర్‌కు సమీపంలోని ఓ వెల్డింగ్ కార్ఖానాకు చెందినవారు ఆ షెల్టర్‌ను తమ కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారు. వారు తయారుచేసిన ఇనుప వస్తువులను, పాత సామాన్లను ఆ షెల్టర్‌లోవేసి స్టోర్ రూముగా ఉపయోగించుకుంటున్నారు. జనాలు షెల్టర్‌లోకి వెళ్లకుండా షెల్టర్ ముందు ఇసుకను కూడా తోలించారు. దీంతో దాతలు ఎంతో దాతృత్వంతో రోటరీ ఆధ్వర్యంలో నిర్మించిన ఆ షెల్టర్ ప్రస్తుతం ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడడంలేదు. తక్షణమే సంబంధిత రోటరీ క్లబ్ నిర్వహకులు కలుగజేసుకుని షెల్టర్‌ను వినియోగంలోనికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

విత్తన రకాలపై అవగాహన కల్పించాలి

అద్దంకి : కొత్తగా వచ్చిన విత్తన రకాలు, పురుగు మందుల గురించి గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు అవగాహన కల్పించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె. ధనరాజు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సహాయకులు, విత్తన ఎరువులు, పురుగు మందుల డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు రైతులు సిద్ధం కావాలన్నారు. డీలర్లు, ఆధీకృత డీలర్ల వద్ద కొనుగోలు చేసిన విత్తనాలు, పురుగుమందులకు రైతులు తప్పనిసరిగా బిల్లులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ, కొరిశపాడు మండల వ్యవసాయాధికారి పీ. శ్రీనివాసరావు, సాంకేతిక వ్యవసాయాధికారి తిరుమల రావు, టెక్నికల్ ఏవో మీరమ్మ, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ సంచాలకులు ధనరాజ్

భక్తిశ్రద్ధలతో వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

ఒంగోలు మెట్రో: స్థానిక డ్రీమ్ వ్యాలీలో వేంచేసి ఉన్న గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వామి, అమ్మవార్లకు శుక్రవారం భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. అర్చక స్వాములు గర్భాలయంలో మూలవిరాట్లకు పసుపు, కుంకుమ, గంధం, విభూది, చందనం, పన్నీరు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు, వివిధ రకాల పండ్ల రసాలతో పరిమళ భరిత ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను చక్కని వస్త్రాలతో, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. భక్తులకు కర్పూర హారతితో దివ్య దర్శన భాగ్యం కల్పించారు.

అంకమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న భక్తులు

ఒంగోలు మెట్రో: స్థానిక సీతారామపురంలో వేంచేసి ఉన్న శ్రీ వేప అంకమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు పవన్ కుమార్ గర్భాలయంలో అంకమ్మ తల్లి మూలవిరాట్‌కు పసుపు, కుంకుమ, గంధం, విభూది, చందనం, పన్నీరు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు, వివిధ రకాల పండ్ల రసాలతో పరిమళభరిత ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని చక్కని వస్త్రాలతో, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులు అందజేశారు. అంకమ్మతల్లి అనుగ్రహంతో లోకం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.


సమష్టి కృషితోనే ఆర్టీసీకి ఆదాయం



నగదు బహుమతులు అందిస్తున్న డిపో మేనేజర్ శ్యామల

చీరాల అర్బన్: ఉద్యోగుల సమష్టి కృషితోనే ఆర్టీసీకి ఆదాయం సముకూరుతుందని డిపో మేనేజర్ జె.శ్యామల అన్నారు. శుక్రవారం చీరాల ఆర్టీసీ డిపోలో మేనెలలో అధికంగా ఆదాయం తెచ్చిన ఉద్యోగులకు నగదు బహుమతులను అందించారు. వీరిలో ఎల్‌ఎస్ రావు (కండక్టర్) ఎక్స్‌ప్రెస్, పీఎస్ రావు (కండక్టర్) పల్లెవెలుగు, కె.రాంబాబు (డ్రైవర్) సూపర్ లగ్జరీలకు నగదు బహుమతులను ఆమె అందించారు. మెళకువలు పాటించి ఆయిల్ పొదుపు చేయడం వలన కూడా ఆదాయం తీసుకురావచ్చన్నారు. అలానే బస్సులో ప్రయాణికుల ఆక్యుపెన్సీ పెంచడం వలన ఆదాయం వస్తుందన్నారు. అందరి సమన్వయంతోనే డిపో అభివృద్ధికి పాటుపడాలన్నారు. డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల రూరల్: అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని, రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఆయన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు టీడీపీ, జనసేనకు సంబంధించిన వారు తమ రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడారు. అనంతరం ఆయన వైద్యశాలలోని విభాగాలను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి, వైద్యులు, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొనానరు.

వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి..

వేటపాలెం: నియోజకవర్గంలో వ్యవసాయ అధికారులు సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కొండయ్య సూచించారు. మండల పరిధిలోని అక్కాయిపాలెం పంచాయతీ రైతు భరోసా కేంద్రం లో ఖరీఫ్ లో మండల స్థాయి సిబ్బంది ఇన్‌పుట్ డీలర్స్‌కు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీడీఏ విజయనిర్మల, ఉష, బాలమురళీధర్ నాయక్, ఇప్రయం, ఏఓ కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.